ఇచ్చిన హామీలను అమలు చేసి చూపుతాం

ధర్మారం (బీ) గ్రామంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు

డిచ్‌పల్లి / నిజామాబాద్ రూరల్, నవంబర్ 22 : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ ఖచ్చితంగా అమలుచేసి తీరుతామని.. కాంగ్రెస్, బీజేపీలు ఇస్తున్న హామీలు అమలుకు నోచుకోవని, వారివి మోసపూరిత వాగ్దానాలని బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. రూరల్‌లో ఏ గ్రామం చూసినా కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బీ) గ్రామంతోపాటు రూరల్ మండలంలోని గుండారం, మల్కాపూర్(ఏ), జలాల్‌పూర్, పాల్దా, తిర్మన్‌పల్లి, కొండూర్, శాంతినగర్, కాలూర్ గ్రామాల్లో రూరల్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి వీజీగౌడ్‌తో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. ధర్మారంలో వివిధ అభివృద్ధి పనుల కోసం సీఎం కేసీఆర్‌తో మాట్లాడి రూ.4.5 కోట్ల మేర నిధులను ఇప్పించామని గుర్తుచేశారు. బీఆర్ఎస్‌కు అండగా నిలబడాలని గ్రామస్తులను కోరారు. గ్రామంలో మిగిలిన కొద్దిపాటి పనులను అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తానని హామీఇచ్చారు. నాగ్‌పూర్

ఎన్నికల ప్రచారసభలో బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

గేటు వరకు సెంట్రల్ లైటింగ్, డబుల్‌రోడ్డు, డివైడర్ నిర్మాణం చేశామని, ధర్మారం నుంచి మెంట్రాజ్‌పల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. గ్రామంలో ఇల్లు లేని వారికి స్థలాలు అందజేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, వారు చేసిందేమీ లేదన్నారు. గ్యారంటీ హామీలతో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వాటిని అమలుచేయక ఆరు నెలల్లోనే పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. అక్కడి నాయకులు తెలంగాణలోకి వచ్చి గ్యారంటీ హామీలతో మోసం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని, ప్రజలు వారి మాటలు నమ్మవద్దని సూచించారు. రాష్ట్రంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జరగని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని అన్నారు. బాజిరెడ్డికి ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో, గ్రామస్తులు బోనాలు, డప్పువాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. ధర్మారంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ పత్తి మమతా ఆనంద్, కమ్మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలగర శ్రీనివాస్‌రావు, పార్టీ నాయకులు నాగార్జున, రామకృష్ణ, సోమనాథ్, సాయిబాబా, సాయన్న, ఇర్ఫాన్, బాబా, పద్మారావు, సాయిలు, కృష్ణ, సురేశ్, మోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రూరల్ మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో ఎంపీపీ అనూషా ప్రేమ్‌దాస్, జడ్పీటీసీ బొల్లెంక సుమలతా గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధుకర్‌రావు, సీనియర్ నాయకులు భాగర్తి బాగారెడ్డి, సర్పంచులు లక్ష్మణ్‌రావు, శేఖర్‌గౌడ్, సుప్రియానవీన్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, ఎంపీటీసీలు అంకల గంగాధర్, శాంతా సాయిలు, ఆమనీ నరేష్, సుధీర్, కార్పొరేటర్ కోర్వ లలితా గంగాధర్, నుడా డైరెక్టర్ ముస్కె సంతోష్ పాల్గొన్నారు.

బాజిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి..

ఇందల్వాయి యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి/ ఇందల్వాయి/మోపాల్ (ఖలీల్‌వాడి), నవంబర్ 22 : డిచ్‌పల్లి మాజీ జడ్పీటీసీ ధర్మపురి కుమారుడు శక్కరికొండ సాగర్, కోరట్‌పల్లి తండా ఉపసర్పంచ్ పల్లపు భూమన్న (కాంగ్రెస్)తో పాటు వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బాజిరెడ్డి గోవర్ధన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం బాజిరెడ్డి గోవర్ధన్‌కు శక్కరికొండ సాగర్ రూ. 50 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రూరల్ ఇన్‌చార్జి వీజీగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, కమ్మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలగర శ్రీనివాస్‌రావు, సర్పంచ్ పత్తి మమత పాల్గొన్నారు.

ఇందల్వాయి గ్రామానికి చెందిన సుమారు 200 మంది బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ పాశంకుమార్, ఎంపీటీసీ సుధాకర్, స్పోర్ట్స్ యూత్ అధ్యక్షుడు కన్నయ్యగౌడ్, నాగరాజు, ప్రశాంత్, మహిపాల్, రాము, అశోక్, రఘుపతిరెడ్డి, రవి, నరేశ్, భూమయ్య, యువచైతన్య యూత్ అధ్యక్షుడు గంగిరెడ్డి రవి, మున్నూరు కాపు యూత్ అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు.

మోపాల్ మండలం కంజర గ్రామానికి చెందిన బీజేపీ యూత్ అధ్యక్షుడితో సహా 40 మంది యూత్ సభ్యులు నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.

బాజిరెడ్డి జగన్ సతీమణి సమక్షంలో..

మహిళలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న విపంచి

నిజామాబాద్ రూరల్, నవంబర్ 22 : రూరల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ సతీమణి విపంచి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. నగరంలోని బాజిరెడ్డి జగన్ ఇంటికి పెద్ద సంఖ్యలో వచ్చి పార్టీలో చేరగా.. ఆమె గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బాజిరెడ్డి ప్రచార ఖర్చుల కోసం విరాళం

విరాళం అందజేస్తున్న తలకట్ట చిన్నగంగారెడ్డి

సిరికొండ, నవంబర్ 22 : నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామానికి చెందిన తలకట్ట చిన్నగంగారెడ్డి రూ.20 వేలు బాజిరెడ్డి జగన్‌కు బుధవారం విరాళంగా అందజేశారు. కారు గుర్తుకు ఓటేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్, ఉపసర్పంచ్ జనార్దన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాజిరెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని పూజలు

దుబ్బాక రామాలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్పల్లి, నవంబర్ 22 : బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మూడో సారి భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ మండలంలోని దుబ్బాక నాయకులు బుధవారం పూజలు చేశారు. దుబ్బాకలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోతి శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ పెండ గంగాధర్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, విజయేందర్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, నర్సయ్య, రమేశ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

ధర్మారం(బీ)లో ప్రచారం చేస్తున్న బాజిరెడ్డి దీపిక

జక్రాన్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్పల్లి/ జక్రాన్‌పల్లి/ ఇందల్వాయి/ డిచ్‌పల్లి, మోపాల్ (ఖలీల్‌వాడి), నవంబర్ 22 : రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వివిధ గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. మోపాల్ మండలం బోర్గాం (పీ)లోని సంజీవ్‌రెడ్డినగర్ కాలనీలో ఈగ నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, రూరల్‌లో చేపట్టిన అభివృద్ధిని ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాలు పంచుతూ వివరించారు. ధర్పల్లిలో మండలకేంద్రంలో ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో, జక్రాన్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో జడ్పీటీసీ తనూజాశ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కుంచాల విమలారాజు ఆధ్వర్యంలో, ఇందల్వాయి

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మండలంలోని చంద్రాయన్‌పల్లి, ఎల్లారెడ్డిపల్లి, మల్లాపూర్, అన్సాన్‌పల్లి తదితర గ్రామాల్లో ఎంపీపీ రమేశ్‌నాయక్ ఆధ్వర్యంలో నాయకులు బాజిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ ఎస్సీ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. అంతకుముందు మహాలక్ష్మీ ఆలయంలో పూజలు చేశారు.

మామ గెలుపు కోసం కోడలి ప్రచారం

డిచ్‌పల్లి, నవంబర్22 : బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన చిన్న కోడలు బాజిరెడ్డి దీపిక బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. మండలంలోని ధర్మారం(బీ) గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గీత, ప్రధాన కార్యదర్శి అల్వాల బుచ్చమ్మ, సర్పంచ్ పత్తి మమత ఉన్నారు.

టీయూ ఐక్యూఏసీ డైరెక్టర్‌గా డాక్టర్ అడికె నాగరాజు నియామకం

డిచ్‌పల్లి, నవంబర్ 22 : టీయూ వీసీ వాకాటి కరుణ ఆదేశాల మేరకు టీయూలోని కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అడికె నాగరాజును ఐక్యూఏసీ డైరెక్టర్‌గా నియమించామని రిజిస్ట్రార్ యాదగిరి తెలిపారు. అడికె నాగరాజుకు రిజిస్ట్రార్ యాదగిరి బుధవారం నియామక ఉత్తర్వులను అందజేశారు. నాగరాజు గతంలో పరీక్షల నియంత్రణాధికారిగా, అసిస్టెంట్ కంట్రోలర్, అడిషనల్ కంట్రోలర్‌గా, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా, బీవోఎస్‌గా విధులు నిర్వర్తించారు.

టీయూలో రక్తదాన శిబిరం

డిచ్‌పల్లి, నవంబర్ 22 : టీయూలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1, 2, 3, 4 చీఫ్ వార్డెన్స్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. టీయూ రిజిస్ట్రార్ ఎం.యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై శిబిరంలో మాట్లాడారు. తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రక్తదాన ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్.ఆరతి, చీఫ్ వార్డెన్ ఐలేని మహేందర్, ఎన్ఎస్ఎస్ పోగ్రాం అధికారులు డాక్టర్ బి.ప్రవంతి, డాక్టర్ ఎన్.స్వప్న, అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయలక్ష్మి, సూపరింటెండెంట్ ఉమారాణి, వార్డెన్లు గంగాకిషన్, కిరణ్, డాక్టర్ దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.